# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లపంపిణీ



వాస్తవం : తంగళ్ళపల్లి

భారతీయ జనతా పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జిల్లల్ల నేరళ్ళ గ్రామంలో పంపిణీ చేయడం లిజరిగింది. ఇట్టికార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపి బీజేవైఎం అధ్యక్షులు రాజి రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తుపాకుల సత్తయ్య బిజెపిప్రధాన కార్యదర్శులు ఇటికల రాజు, కోస్నీ వినయ్ యాదవ్, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్ ,కాసుగంటి రాజు బూత్ అధ్యక్షుడు రేగుల రాజు,నాగుల శ్రీనివాస్,కట్కం మధుసూదన్,కట్ట తిరుపతి, ఆసాని లక్ష్మారెడ్డి మ్యకల తిరుపతి,బోల్గాం భాస్కర్,బక్కశెట్టి రాజు, అసాని లింగారెడ్డి జూకంటి అఖిల్ ముత్యం యాదవ్, బోయినీ రాజు,సందీప్, దూడం నవీన్,చిట్టి శ్రీనివాస్, బోయినీ రమేష్ రాధా వినయ్ బరిగేల రాజు,పంది సాయిDj,వర ప్రసా ద్,ఇంద్రనగర్ సంతోష్,గంధం రాజు, బొలవేణి అనిల్ బొద్దుల రాకేష్ దాసరి రాజు గొర్రె మహేష్ పొన్నం అనిల్ బొల్లాల ప్రశాంత్ దాసరి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పట్ల బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు వ్యతిరేక వైఖరి

## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్



వాస్తవం : చిగురుమామిడి

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ విషయంలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నాయని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ తీవ్రంగా విమర్శించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన రాజ్యాంగం ప్రకారం జరగలేదని బిజెపి నేతలు మాట్లాడడం వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు. హైకోర్టు ఆదేశాలు,హైకోర్టు రిటైర్డ్ జడ్జి సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రభుత్వ ఉద్యోగులతో చేపట్టిన కులగణనను బిజెపి నేతలు రాజ్యాంగబద్ధంగా లేదనడం విడ్డూరంగా ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా,ఆర్డినెన్స్ అమలు కాకుండా అడ్డుకుంటున్నారన్నారు. గతంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు అసాధ్యమని వాఖ్యానించి బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ వ్యతిరేక వైఖరి బయటపెట్టారన్నారు. ప్రస్తుత కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డిలు బీసీ రిజర్వేషన్లలో ముస్లిం రిజర్వేషన్లు కూడా ఉండడం తాము ఒప్పుకోబోమని అనడం సోయి తప్పిన మాటలకు నిదర్శనం అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్ మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్ లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని,ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లలో అగ్రవర్ణాలైనా ముస్లింలు కూడా ఉన్నారని తెలవకపోవడం విచారకరమన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావు కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డిలు బీసీ రిజర్వేషన్లపై తలా తోక లేని విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ బిడ్డవై ఉండి కూడా ముస్లింల సాకు చూపి బీసీ బిల్లులను అడ్డుకోవాలని చూస్తే అదే బీసీ సమాజం మీ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కడతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించి తీరని ద్రోహం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న బిఆర్ఎస్ బీసీ నాయకులు ఏనాడు కూడా బీసీ రిజర్వేషన్లపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. అగ్రకులానికి చెందిన కవిత వారి ప్రభుత్వంలో పదవులను అగ్రకులాల వారికే కట్టబెట్టి ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. బీసీల పట్ల బిఆర్ఎస్ నాయకులు ఉద్యమించేది గల్లీలో కాదని ఢిల్లీ పార్లమెంటుపై ఒత్తిడి తేవాలన్నారు. అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు రెండు పార్టీల ప్రజా ప్రతినిధులు మద్దతు ఇచ్చారన్న సంగతి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలనుకుంటున్న బీసీ రిజర్వేషన్లలో బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను బీసీ సభ్య సమాజం క్షమించబోదని,రాబోయే ఎన్నికలలో ఆ పార్టీలను నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ పత్రికా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీ రామోజు రాజ్ కుమార్,రాష్ట్ర యూత్ కార్యదర్శి గందె రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్,నాయకులు పెసర శ్రీనివాస్, గుజ్జుల రాజు,కూరెళ్ళ కిషోర్,అనుమోజు బాలకృష్ణ చారి, కూన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెబోయిన లక్ష్మమ్మకు ఘన నివాళి



వాస్తవం : వలిగొండ

మండలంలోని కాంచనపెల్లికి చెందిన వడ్డెబోయిన లక్ష్మమ్మ అనారోగ్యంతోమృతిచెందడంతో శుక్రవారం మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని మృతదేహం పై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ శ్రీనివాస్, డేగల పాండరి, గంగారం రమేష్, కొమురెల్లి బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దు

## మండల వ్యవసాయ అధికారిని రమ్య శ్రీ



వాస్తవం : చిగురుమామిడి

సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని మండల వ్యవసాయధికారిని రమ్య శ్రీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పీఎం కిసాన్ 20వ విడత డబ్బులు కేంద్ర ప్రభుత్వం ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా జమ చేస్తున్నందున వా ట్సాప్ ఇతర సామాజిక మాధ్యమాల్లో రకరకాల ఆన్లైన్ లింకులు,పైల్స్ వస్తున్నాయని వాటిని ఓపెన్ చేయ గానే సైబర్ నేరగాళ్ళు డబ్బులు దోచేస్తారన్నారు. డబ్బు జమ అయ్యిందా లేదా అనేది ఎస్ఎంఎస్ రూపకంగా రైతుల రిజిస్టర్ చేసుకున్న మొబైల్ నెంబర్ కి మాత్రమే వస్తుందన్నారు. బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతాలో డబ్బులు జమ కాగానే మెసేజ్ వస్తుందని అంతే తప్ప ఎలాంటి లింకులను క్లిక్ చేసి రైతులు మోసపోవద్దన్నారు. ఎవరికైనా పిఎం కిసాన్ డబ్బులు జమ కాకపోయినా ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందకపోయినా వారం పాటు వేచి చూసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియపరచి సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

# పదిలక్షలు మంజూరైనా పనులు మొదలుపెట్టని మున్సిపల్ అధికారులు





వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు మరమ్మతు కోసం మున్సిపాలిటీ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేశారని రెండో వార్డు మాజీ కౌన్సిలర్ చిరుబోయిన హనుమంతు అన్నారు. గతంలో కట్టకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి రైతులు కట్టపై నుండి వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీలో తీర్మానం చేశామన్నారు. సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు చెట్లు తీయకపోగా అలానే వదిలేశారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇక్కడ ఒక బొగ్గుబట్టి నిర్వహించే వ్యక్తి జెసిబి తో కంప చెట్లు పీకించి తీసుకొని కట్టెలు తీసుకొని పోగా అది మున్సిపాలిటీ వాళ్ళమే తీశామని బిల్లులు డ్రా చేసుకొని తీసుకున్నారని ఆరోపించారు. ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసిన దొంగలపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు.

# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని ప్రముఖ హోటల్ సీజ్, 30 వేలు భారీ జరిమానా

## "వాస్తవం" దినపత్రిక వార్తకు ఎఫెక్ట్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

వాస్తవం దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లాలో బార్ లు, రెస్టారెంట్ లు, టిఫిన్ సెంటర్ లు సూపర్ మార్కెట్ లు ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తుండగా ఫుడ్ ఇన్స్పెక్టర్లు మా మూళ్ళు, ముడుపులు వసూలు చేస్తుండు పట్టించుకోకుండా ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశం ఉందని ఇటీవల ప్రచురితమైంది. స్పందించిన ఫుడ్ సేఫ్టి అధికారులు, డైరెక్టర్ లు, ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ లు ఏకకాలంలో శుక్రవారం సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో రెస్టారెంట్ లు, దాబా లపై దాడులు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ తర్వాత ఉన్నతాధికారులు, డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్ పి రోహిత్ రెడ్డి , ఎస్ శ్రీషిక ,పి.స్వాతి, వింఅంకిత్ రెడ్డి లతో కూడిన బృందం వేములవాడ మండల కేంద్రంలోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయగా, పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం,అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే మరియు ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె, దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్, హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన ఉడికిన గుడ్లు, హానికర రసాయనాలతో కూడినటువంటి కృత్రిమ రంగులను బిరియాని, ఇతర ఆహార తయారీకి ఉపయోగించడం,గుర్తించడం జరిగింది. రెస్టారెంట్ నందు 20 వేల 500 రూపాయల విలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన టీ పౌడర్, ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫెన్స్ కలిగినటువంటి కాజు, మసాలా పొడులు, మిగిలి ఉంచిన బిర్యాని, ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ హెడ్ వి జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మునిసిపల్ అధికారుల సమన్వయంతో హోటల్ నందు పూర్తిగా అపరిశుభ్ర వాతావరణ ఉన్నందున మరియు ఎఫ్ఎస్-ఎస్ చట్టం 2006 మున్సిపల్ చట్టం 2019 ని ఉల్లంఘించినందుకు గాను వేములవాడ మున్సిపల్ అధికారులచే రూ.30 వేలు జరిమానా విధించి రెస్టారెంట్ ను సీజ్ చేయించారు. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల రుచి హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం, ఫుడ్ హ్యాండ్ లెట్స్ గ్లోజ్ ,హెయిర్ క్యాప్స్ ధరించకపోవడం, పండిన ఆహారంపై మూతలు కప్పకపోవడం, ఈగలతో కూడిన ఆహారం ఉండడం, మూతలతో కూడిన డస్ట్ బిన్స్ వాడకపోవడం, పెస్ట్ కంట్రోల్ లేకపోవడం, స్టోర్ రూమ్ లో వంటకు ఉపయోగించేటువంటి నాణ్యతలేని ముడి సరుకులు ఉండడం, కుళ్ళిపోయిన ఫంగల్ ఇన్ఫెస్టెడ్ కాలిఫ్లవర్ క్యారెట్, ఇతర కూరగాయలు ఆహార తయారీకి ఉపయోగించడం, కాలం చెల్లిన ముడి సరుకులు, హోటల్ యాజమాన్యం కలిగి ఉండాల్సినటువంటి తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడంతో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం 2006 ఉల్లంఘించినందుకు గాను, వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిత ఆహార పదార్థాల శాంపులను సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపించారు. అదేవిధంగా వెయ్యి రూపాయల విలువగల 5 కిలోల పురుగులతో కూడిన మైదాపిండి, కుళ్లిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన ముడి సరుకులను ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తెల్పిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.





# శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వాస్తవం : హుస్నాబాద్

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో హుస్నాబాద్ పట్టణంలోని శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలో 63 మంది మహిళలు, 150 మంది భక్తులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మహిళలు ఆలయ కమిటీ డైరెక్టర్లు రాగి కవిత, నార్ల విజయలక్ష్మి కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అన్న ప్రసాదము తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ వరయోగుల మురళీధర్ స్వామి, ప్రధాన కార్యదర్శి అనంత స్వామి, కోశాధికారి శ్రీనివాస్ స్వామి, కమిటీ డైరెక్టర్లు అశోక్ కుమార్, నార్ల చంద్రశేఖర్, గౌరిశెట్టి ప్రకాష్ గందె చంద్రమౌళి ఉన్నారు.



# కార్మికులతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవు

## హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి

వాస్తవం : హత్నూర




చిన్నారులం చిన్నారులను దుకాణాల్లో హోటల్లో ఫ్యాక్టరీలో ప్రమాదకరం ప్రాంతాలలో పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హత్నూర మండలం ఎస్సై శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో నియమించుకోవద్దని 14 -18 సంవత్సరాల వయసు ఉన్న పిల్లల్ని ప్రమాదకరమైన పనుల్లో నియమించుకోవద్దని సూచించారు. ఎవరైనా బాల కార్మికులతో పనులు చేయిస్తే తక్షణమే కార్మిక శాఖ పోలీస్ శాఖల అధికారులకు సమాచారం అందించాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలను బడికి పంపాలని బాల కార్మికులకు పనిలో పెట్టుకున్న పనిలో పెట్టించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బాల్య వివాహాలను ఎవరైనా ప్రోత్సహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు స్థానికులు సహకరించాలని కోరారు.

# కస్తూర్బా బాలికల వసతి పాఠశాల విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల వసతి పాఠశాల విద్యార్థినిలకు చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి తగ్గట్లు మందులు పంపిణీ చేశారు. కస్తూర్బా బాలికల వసతి పాఠశాలలో 183 విద్యార్థినిలుండగా 135 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న ఇద్దరు విద్యార్థినిలను వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సిహెచ్ ఈ ఓ శశికళ, హెచ్ ఈ ఓ ఆంజనేయులు, ఏఎన్ఎం బత్తుల రమాదేవి, ఆశా వర్కర్లు, పారా హెల్త్ వర్కర్, ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# సమాజంలో చైతన్యం కోసం యువత సంఘటితం కావాలి



## పుర ప్రముఖుల పిలుపు

వాస్తవం : రాజేంద్రనగర్

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ చైతన్యం కోసం యువత సంఘటితం కావాలని అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా పుర ప్రముఖులు పిలుపునిచ్చారు. హైదర్గూడా లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఏర్పాటు కార్యక్రమం జరిగింది. వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు మాట్లాడుతూ... యువత లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీలు, కమ్యూనిటీ హాల్స్ ఏర్పాట్ల ద్వారా సమాజంలో మరింత చైతన్యం తీసుకురావడానికి ముందుకు రావాలని అన్నారు. డ్రగ్స్ వంటి అసాంఘిక దురాచారాల నిర్మూలనకు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, నారగూడెం మల్లారెడ్డి, సనివెల్లి శేఖర్ రెడ్డి, చెట్టి గారి నరేందర్, సోమారం రాజ్ కుమార్, రవీందర్, నల్లింగ్ రమేష్, జయానంద రెడ్డి, కాశి విశ్వనాథ్ గౌడ్, పెంటారెడ్డి, బాల్ రెడ్డి, విజయ్ కుమార్, నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్ ప్రణవభక్త సమాజం ప్రతినిధులు మొంగ్ర నర్సింహ, అశోక్, హరినాథ్, నేతాజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు రాజేందర్, ధనుంజయ్, శ్రీశైలం, బాలకృష్ణ, హరి, జగన్, శ్రీనివాస్, సాయినాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రాలకు నూతన భవనాలు ఏర్పాటు

రచన సిరిసిల్ల జిల్లా
కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
రూ. 20 కోట్లతో 170 అంగన్ వాడీ
కేంద్రాలకు నిధులు మంజూరు
ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయి
ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి
రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
తల్లిపాల వారోత్సవాల్లో
భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాస్తవం : సిరిసిల్ల (ఆర్ సి ఇంఛార్జి)

ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. డీఎంఎఫ్టీ నిధులతో సిరిసిల్ల నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిపేట మండలం కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో, తంగళ్ళపల్లి స్వామి వివేకానంద కాలనీ, పాత వాడ లలో నూతనంగా నిర్మించిన 3 అంగన్ వాడీ కేంద్రాల భవనాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.... జిల్లాలో మొత్తం 585 అంగన్ వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుటామని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49, ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం 9 కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి అంగన్ వాడీ కేంద్రాన్నీ కిషన్ దాస్ పేటలో ప్రారంభించామని వివరించారు. భవనం త్వరగా పూర్తి చేసేలా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవ నాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొ న్నారు. పిల్లలు ఆడుతూ...పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. అనంతరం అంగన్ వాడీ పిల్లల చేత గేయాలను పాడించి వారితో ముచ్చటించారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధి కారి పి లక్ష్మీ రాజం, ఈ.ఈ పి.ఆర్ సుదర్శన్ రెడ్డి, తహ సిల్దార్లు ఎంపీడీవోలు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జి ఓ 99 వలన మాలలకు తీవ్ర అన్యాయం

వాస్తవం : తిరుమలగిరి



ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. జీవో నెం 99 ద్వారా మాల వర్గం నిర్వీర్యమవుతోందన్నారు. ఉద్యోగాలు, నీట్ మెడికల్ ఇంజనీరింగ్, సీట్లలో రోస్టర్ విధానం రద్దు చేయాలని ఎస్సీ కేటగిరీలో మాలలకు అన్యాయం చేసే పాయింట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై పునరాలోచన చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకోబ్, తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు గంట సందీప్, నాగారం మండల అధ్యక్షులు పెరుమల్ల జాన్ వెస్లీ, ఉపాధ్యక్షులు వంపు అమృతి, గుండె పూరి అధ్యక్షుడు బలిక నాగేష్, గంట సాల్మోన్, మద్దెల ఇస్తారు, గంట రవి, దాసరి ప్రకాష్, వేరుపుల వెంకన్న, మద్దెల లారెన్స్, బోనుపోతుల సురేష్, చింటూ, పెరుమల్ల రేణుక పాల్గొన్నారు.

# జూలై నెల బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను వెల్లడించిన ఆర్జీ-3,ఎపిఎ జి.యంలు

వాస్తవం : రామగిరి

జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ జూలై నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,3.22 లక్షల టన్నులు అనగా 73 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు,నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను,13.07 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 138 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని,అదేవిధంగా 4.79 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జూలై నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.85 లక్షల టన్నులు అనగా 77 శాతం,ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.37 లక్షల టన్నులు అనగా 69 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం జూలై నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు జూలై నెలలో నిర్దేశించిన 1.35 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 10 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని,అదేవిధంగా 0.03 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి,రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షకాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
లబ్ధిదారుల అవసరం మేరకు సమకూర్చాలి
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దు
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణాదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్‌ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు. పెద్దూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రిప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## కృష్ణా నాయక్ తండాలో ట్రాన్స్ఫర్ ప్రారంభించిన

# సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కృష్ణా నాయక్ తండాలోమండల సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి గారి చేతుల మీదుగా నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం కార్యక్రమంలో ఏ .ఈ పృధ్వీఫాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణా రెడ్డిలిమాజీ జెడ్పిటిసి.చీటి లక్ష్మణరావు కొండ రమేష్ గౌడ్ పిల్లి కిషన్ నమిలికొండ శ్రీనివాస్‌మండల పార్టీ ఉప అధ్యక్షులుఆకుల మురళీమోహన్ గౌడ్‌గుగ్రాల రాజు రెడ్డిలైన్ ఇన్స్పెక్టర్ దేవయ్య హెల్పర్ బాబు నర్సింలు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడి స్కూల్ ప్రారంభం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కేకే మహేందర్ రెడ్డి మార్కెట్ కమిటి చైర్పర్సన్ సబేరా బేగం డిడబ్ల్యూఓ లక్ష్మీరాజం. కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దోమాటినరసయ్య టౌన్ ప్రెసిడెంట్ చెన్ని బాబు అంగన్వాడి టీచర్ ఆయాలు పాల్గొన్నారు కలెక్టర్ ఇనగ్రేషన్ చేయడం చాలా సంతోషకరమైన విషయం వీటితో పాటు కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి నాయకులు పాల్గొన్నారు.

## రౌడి షీటర్ పై పీడీ యాక్ట్

# నిందితుడిని చర్లపల్లి జైలుకి తరలింపు

వాస్తవం : చందుర్తి



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రానికి చెందిన బొల్లు మనోజ్ హత్య కేసులల్లో,దొంగతనం, బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందుతుడిగా ఉండి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయగా 2024 సంవత్సరంలో మనోజ్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని జిల్లా కలెక్టర్ పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు మనోజ్ కి పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి నింపుతున్ని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగింది. జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నేరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసులల్లో నిందుతులుగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## మహిళలకు ఇచ్చినటువంటి హామీలను కాంగ్రెస్ పార్టీకి

# గుర్తు చేస్తూ ఎమ్మార్వో వినతి పత్రం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

శుక్రవారం రోజుభారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500రూ కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మాట ఇచ్చి మరిచిన కాంగ్రెస్ పార్టీ హామీలు గుర్తు చేస్తూ ఇచ్చినటువంటి హామీలు వెంటనే హామీలు అమలు చేయాలని. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ మండల కార్యదర్శి చింతల లహరి మాజీ ఎంపిటిసి ధరావత్ రజిత జిల్లా కార్యదర్శి దుంపెన స్రవంతి.బూత్ అధ్యక్షులు మాలవత్ స్వరూప జోనకంటి తేజశ్రీ మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



## పాఠశాలకు గ్రీన్ బోర్డ్స్ బహుకరణ

వాస్తవం : అడ్డగూడూరు

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని శీల కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిర్రగూడూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కుమార్ రెండు గ్రీన్ బోర్డులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. తను ఇదే పాఠశాలలో కష్టపడి చదువుకొని హైదరాబాదులోని చంచల్‌పల్లిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. ఎన్నో కష్టాలను భరించి మనలను చదివించిన మన తల్లిదండ్రులకు మనమిచ్చే గొప్ప కానుక మన విజయమేనని, ప్రతి ఒక్కరి ఎదుగుదలకు, ఉన్నత స్థానాలకు ఎదగడానికి, మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలోనైనా రాణించడానికి చదివే ప్రధానమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలని విద్యార్థులకు భవిష్యత్‌లో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవసరి నవీన్, ఉపాధ్యాయులు చుక్క లోకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటపల్లి మండలం లింగన్నపేట గ్రామంలో గడ్డి మందు తాగిన ఓ మహిళ

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

జిల్లా కలెక్టర్‌కి ఈరోజు కోటపల్లి మండలం లింగన్నపేట గ్రామంలో భార్యాభర్తల గొడవల కారణంగా గడ్డి మందు తాగిన కరిపిత నిర్మల లింగన్నపేట నుండి చెన్నూర్ ఆస్పటల్,,, చెన్నూర్ హాస్పిటల్ నుండి మంచిర్యాల ఆస్పటల్ కు రిఫర్ చేయడం అయినది, ఇక్కడ ఆమె పరిస్థితి విషమించింది, అర్జెంటుగా మంచిర్యాల హాస్పిటల్ వారు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్కు రిఫర్ చేయడం జరిగినది,, వారు ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని వచ్చినారు వారి దగ్గర డబ్బులు లేవు వారికి మన హాస్పిటల్ నుండి ఒక వెహికల్ అరేంజ్మెంట్ చేయవలసిన అవసరము హాస్పెటల్ వారికి ఉన్నది, మంచిర్యాల హాస్పిటల్ నుండి 108కు ఫోన్ చేస్తే మేము వరంగల్ కు తీసుకు వెళ్ళలేము అని తెలియజేసినారు,అదే హాస్పిటల్ మెడికల్ సూపర్‌డెంట్‌ని ఫోన్లో సంప్రదించగా మీకు వెహికల్ అరేంజ్మెంట్ చేస్తాము డిజిల్ మీరు పోసుకోవాలి అని,అక్కడ ఒక ఫోన్ నెంబర్ ఇచ్చినారు,ఆ ఫోనుకు మేము చేస్తే 5000/- రూపాయల డీజిల్ పోస్తే వస్తాము అని తెలియజేసినారు,ఆ వెహికల్



108 సంబంధించినది ఆ డ్రైవర్ను అడుగుతే ఇది గవర్నమెంట్ దే కానీ డిజిల్కు డబ్బులు లేవు,అని తెలియజేసినారు,అప్పుడు తెలిసినవారిని అంటే దుర్గం అశోక్ బిజెపి నాయకులను సంప్రదిస్తే డిజిల్‌కి కొన్ని రూపాయలు సహాయం చేసినారు, అలాగే అక్కడ ఉన్న వారందరినీ,చుట్టాలను డబ్బులు అడిగి,వారిని 108 అంబులెన్స్ లో వరంగల్కు పంపియడం జరిగినది, అయ్యా ఇది మంచి పద్ధతి కాదు గరీబోళ్లకు 108 లో ఫ్రీగా రిఫర్ చేసిన హాస్పిటల్కు పోయేటట్టు చూడగలరని కోటపల్లి మండల బిజెపి పార్టీ నుండి తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం కోటపల్లి మండల మాజీ ఎంపీపీ మంత్రి సురేఖ రామయ్య కోటపల్లి మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కాసెట్టి నాగేశ్వరరావు

### రామగుండం స్థానిక విటల్ నగర్‌లో దోమల బెడద

## అధికారులు పట్టించుకోవాలని వినతి పత్రం



వాస్తవం : గోదావరిఖని

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక విటల్ నగర్ 13,44 డివిజన్లో దోమల బెడద చాలా ఉంది. ఈ దోమకాటు ద్వారా డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి ప్రాణాంతక విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలకి ఈ దోమ కాటు వలన అనారోగ్య పాలవుతున్నారు అని, డివిజన్లో ఫాగింగ్ స్ప్రే చేపిస్తే బాగుంటుందని అలాగే డివిజన్లో పారిశుద్ధ పనులు చేపించి శుభ్రంగా ఉంచాలని రామగుండం ప్రజల ఆరోగ్యాలని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని రామగుండం మున్సిపల్ కమిషనర్‌కి కటకు ప్రవీణ్,ఇరుగురాల కళ్యాణ్ వినతిపత్రం అందించడం జరిగింది.

### ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయినందుకు

## మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూర్ టౌన్ 8వార్డ్ బటిగూడెం కాలనీ వసూలుసుంకరి రజిత మధు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కవడం జరిగింది ఈరోజు అధికారులు కాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ వార్డు ఇంచార్జ్ పాతార్ల నాగరాజ్ టౌన్ అధ్యక్షుడు చిన్న సూర్యనారాయణ డిసిసి సెక్రటరీ ఖలీల్ ఆధ్వర్యంలో ముగ్గు పోయించడం జరిగింది దానికి సుంకరి రజిత దంపతులు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినపడి నుండి మహిళలా కూ ఉచిత బస్ 200 యూనిట్ల కరెంటు బిల్లు కొత్త రేషన్ కార్డులు 500గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఇల్లు మాలాంటి పేదలకు మహిళా లాకు ప్రజా ప్రభుత్వంలో మేలు జరుగుతుందని నాకు ఇల్లు మంజూరు చేపించినందుకు రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామికి నా కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మల్యాల మిర్చికి ఫిదా ఐన విప్

ఎమ్మెల్యే దృష్టికి గ్రామ సమస్యలు

అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఆది శ్రీనివాస్

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ నియోజక వర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రుద్రంగి మండల కేంద్రంలో జరిగే కార్యక్రమానికి వెళుతూ మార్గంలో ఉన్న చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని హోటల్ లో మిర్చి తిని చాలా బాగుందని కితాబు ఇచ్చారు. గ్రామస్తులు గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైనా మల్యాల–జోగాపూర్ దారి, ఎల్లమ్మ గుడి నుండి పెద్దమ్మ గుడికి గ్రామ మార్గంలోని దారి,గ్రామం నుండి వడ్డ బీటు కు వెళ్ళే దారులు ఏర్పాటు చేయాలని దృష్టికి తీసుకెళ్లారు. చందుర్తి నుండి మల్యాల గ్రామానికి వచ్చే మార్గంలో చర్చి వద్ద ఉన్న లో లెవెల్ బ్రిడ్జి వద్ద వర్షాలు అధికమైతే నీరు బ్రిడ్జి పై నుండి వెళ్లడంతో ప్రధాన రహదారి వెంబడి ప్రయాణాలు బంద్ అవుతుందని సమస్య పరిష్కారానికి హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఆది శ్రీనివాస్ దృష్టికి గ్రామస్తులు తీసుకు పోగా అతి త్వరలో పూర్తి చేస్తామని సా



నుకూలంగా స్పందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో మేజర్ విలేజ్ మల్యాల గ్రామ రైతులు ఎరువుల కోసం మండల కేంద్రానికి వెళ్లి గంటల తరబడి క్యూ లైన్లో నిల్చునే పరిస్థితి వచ్చిందని యూరియా బస్తాలను గ్రామంలోని చుండెలుక బావి షటర్‌లో ఉంచితే రైతులకు సౌకర్యంగా ఉంటుందని తెలపడంతో ఆది శ్రీనివాస్ అధికారులకు ఫోన్ ద్వారా సమస్య తెలుపుతూ రైతులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలను వింటూ తక్షణమే పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొరకడం మా నియోజకవర్గ ప్రజల అదృష్టమని గ్రామస్తులు అన్నారు.

# నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు కీలకం

### ఆధునిక ఫోరెన్సిక్ పద్దుతులతో నేరాలను సమర్ధవంతంగా పరిష్కరించవచ్చు

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు,ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతుల వినియోగం కీలకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు.నేర సంఘటన స్థలంలో ఆధారాల సేకరణ,భద్రత లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేసుల దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చన్నారు.నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమని అందులో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మెడికల్ కళశాల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలోని ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..ఆధునిక శాస్త్రీయ విధానాల ద్వారా నేరాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ మరింత ప్రావీణ్యంతో ముందుకు సాగుతోందని,నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమన్నారు.ఇలాంటి శిక్షణల ద్వారా కేసుల విచారణలో మరింత నిష్ణాతులుగా తయారయ్యేలా పోలీస్ అధికారులకు,సిబ్బందికి దోహదపడతాయన్నారు.హత్యలు, ఆత్మహత్యలు, దొంగతనాలు మొదలగు నేర సంఘటనలో ఆధారాలు ఏ విధంగా సేకరించాలి, ఏ ఏ ఆధారాలు సేకరించాలి,ఏ విధంగా భద్రపరచాలి, ఫోరెన్సిక్ ల్యాబరేటరికి ఎం ఎం పంపించాలనె అంశాలపై ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఫోరెన్సిక్ సైన్స్ పై అవగాహన కల్పించిన మెడికల్ కళశాల వైద్య బృందాన్ని అభినందించి మెమోంటోస్ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రెసిపల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ నిర్విష హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫోరెన్సిక్ మెడిసిన్, డాక్టర్ వినేయ్, కళాశాల ప్రొఫెసర్లు, డాక్టర్లు,సిఐ లు కృష్ణ, కె మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్ఐ లు యాదగిరి, మధుకర్, ఎస్ఐ లు, అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.






# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

జిల్లాలో 97 మంది బాలబాలికల సంరక్షణ

బాలురలతో పని చేస్తున్న వారిపై 14 కేసులు నమోదుబి

రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ ముస్తాన్ ఆపరేషన్ విజయవంతమైందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రకటించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఈసంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ ,వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్చంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 97 మంది బాలబాలికలను గుర్తించి సిడబ్ల్యూ సి ముందు హాజరుపర్చగా వారి యొక్క తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించడం జరిగిందని,18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 14 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రత్యేకంగా అభినందించారు.

# సింగరేణి మెడికల్ బోర్డు మొత్తం ఆగమాగం

సంవత్సరకాలంగా ఎదురుచూసిన కుటుంబాలకు

తీరని నష్టం

వాస్తవం : సింగరేణి కోల్ బెల్ట్



సింగరేణి బొగ్గు సంస్థలో గత కొన్ని నెలల నుండి మెడికల్ బోర్డు జరగలేదు అంతకుముందు కొంతమందిని మెడికల్ బోర్డులో అన్ఫిట్ చేయకుండా హయ్యర్ రిఫరెన్స్ పేరుతో 9 10 నెలలుగా పెండింగులో పెట్టి అటు జీతం లేకుండా తీవ్ర నష్టానికి గురిచేసిన యాజమాన్యం గత నెల 30 31 తేదీలలో నిర్వహించిన మెడికల్ బోర్డు 55 మందికి గాను ఒకరు బోర్డుకు రాకపోగా హాజరైన 54 మంది నుండి కేవలం ఐదుగురిని మాత్రమే అన్ఫిట్ చేస్తూ మిగతా వాళ్లను కొందరిని ఎవరు డ్యూటీలకు వాళ్లు వెళ్లాలని ఇంకొందరిని సర్ఫేస్ ఉద్యోగాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది ఈ చర్యల వల్ల గత పది నెలల నుండి ఎలాంటి వేతనాలు లేకుండా అనేక ఆశలతో ఉద్యోగం వస్తుందని భావించిన కుటుంబాలకు తీవ్రమైన నిరాశ కలిగింది సింగరేణి వ్యాప్తంగా నిరసన జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి ఈ విషయం పైన శుక్రవారం మందమర్రికి వచ్చిన హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి వేతన కమిటీ సభ్యులు రియాజ్ ను వాస్తవం పత్రిక కోల్ బెల్ట్ ప్రతినిధి వివరణ కోరింది ఈ విషయాన్ని ఆయన మాటల్లో ముమ్మాటికి సింగరేణి మెడికల్ బోర్డు మొత్తం అవినీతిలో మునిగి తేలుతుందని మెడికల్ బోర్డు కొన్ని నెలల నుండి నిర్వహించకుండా కార్మిక కుటుంబాలను తీవ్రమైన నిరాశ నిస్పృహలకు గురిచేసిన సింగరేణి అధికారులు తూతూ మంత్రంగా గతంలో హయ్యర్ ఆసుపత్రులకు రిఫేర్ చేయబడ్డ వాళ్లను కూడా అన్ఫిట్ చేయకుండా ఐదుగురిని మాత్రమే అన్ఫిట్ చేసి చేతులు దులుపుకుందని ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు నిజంగా ఈ కార్మికులంతా విధులు నిర్వహించే ఫిట్నెస్ కలిగి ఉంటే ఆనాడే ఫిట్ చేసి ఉండాలని అలా కాకుండా పైరవీలకు అవకాశం ఇచ్చి హయ్యర్ ఆసుపత్రులకు రిఫరల్ చేసి ఇన్నాళ్లుగా ఎలాంటి వేతనం లేకుండా తీవ్ర నష్టానికి గురి చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని వెంటనే రెఫరల్ చేయబడ్డ వాళ్ళందరినీ బేషరతుగా అన్ఫిట్ చేయాలని లేనట్లయితే సింగరేణి యాజమాన్యంపై వ్యతిరేక ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల చేతగాని తనం వల్లనే సింగరేణి యాజమాన్యం ఇష్టాను రీతిలో వ్యవహరిస్తుందని సంస్థలో అవినీతి పెచ్చుమీరు పోయిందని ఇంతకాలం మైనింగ్ సర్దార్ ఓవర్ మెన్ ఫిట్టర్ ఎలక్ట్రిషన్లుగా కొనసాగిన వాళ్లను జనరల్ అసిస్టెంట్ గా మార్చి వాళ్లను మానసికంగా ఇబ్బందులకు గురిజేయడమేంటని అన్నారు దీనికి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సమాధానం చెప్పాలనిడిమాండ్ చేశారు ఈ చర్యల్లో మొత్తం యాజమాన్యం తప్పు ఉందని వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి వీళ్ళందరిని అన్ఫిట్ చేయాలని రియాజ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు తిప్పారపు సారయ్య సెంట్రల్ ఉపాధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరెడ్డి మందమర్రి ఉపాధ్యక్షులు జే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి నల్ల 5న పెద్దపల్లిలో జరిగే రాష్ట్ర అధ్యక్షుని సభలో

# చేరనున్న నల్ల మనోహర్ రెడ్డి



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

ఈ నెల 5న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమం జరుగుతుంది.జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో కండువా కప్పుకోనున్నారు.జూలపల్లి మండలానికి చెందిన నల్ల మనోహర్ రెడ్డి గత 20ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.గ్రామాల్లో యువకుల్లో మంచి ఫాలోయింగ్ ఉండడంతో బీజేపీ కి పెద్దపల్లి నియోజకవర్గంలో మంచి ఊపు వచ్చే అవకాశాలు ఉన్నాయని చర్చ జరుగుతుంది..నల్ల బీజేపీలో చేరికతో నూతనోత్సాహంతో పాటుగా రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ కి అదనపు బలం చేకూరుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# ప్రమాదంలో చందుర్తి వాసి మృతి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రానికి చెందిన దీకొండ రాజు రావు శుక్రవారం సైదాపూర్ మండలం జాగిరిపల్లె శివారులో జరిగిన ఓ ప్రమాదంలో మృత్యువాతకు గురయ్యాడు.చందుర్తి మండల కేంద్రానికి చెందిన దీకొండ తిరుపతి రావు గ కుమారుడు రాజు మృతి చెందడంతో గ్రామంలో కుటుంబ సభ్యుల్లో తీరని విషాదాన్ని నింపింది. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.రాజు మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.రాజు రావు మృతి చెందడంతో చందుర్తి గ్రామంలో విషాదం నెలకొంది.






# ఎరువులు, విత్తనాల దుకాణం ప్రారంభం

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో పెద్దూర్ లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య (మెప్మా) ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కేకే మహేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫజల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు మహిళలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వైద్య పరీక్షలు

బాలల్లో పోషకాహార లోపం రక్తహీనత

డాక్టర్ ప్రభాకర్,డాక్టర్ అభినయరాణి

వాస్తవం : వేములవాడ



వేములవాడపట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి లు మాట్లాడుతూ.... పిల్లల్లో కొందరు పౌష్టికాహార లోపంతో రక్తహీనత సమస్యతో ఉన్నారని, వారికి పౌష్టికాహారానికి సరైన మందులను అందించడం ద్వారా శారీరకంగా మానసికంగా వారిని మెరుగుపరచాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, రాష్ట్రీయ స్వాస్థ్య బాల కార్యక్రమం అనేది పిల్లల జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు పిల్లలందరు వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు వీలు కల్పించే ఒక కార్యక్రమం అని, అది పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ముందస్తుగా గుర్తించడం, ముందస్తు జోక్యం చేసుకోవడం ద్వారా లక్ష్యంగా పెట్టుకుందని, సమాజంలోని పిల్లలందరికీ సమగ్ర సంరక్షణ ను అందించడం, పుట్టుకతో వచ్చే లోపాలు,వ్యాధులు,వైకల్యాలు, అభివృద్ధి జాప్యాలను ముందస్తుగా గుర్తించడం, పరిష్కరించడం, కుటుంబాలకు ఉచిత చికిత్సల ద్వారా ఆర్థిక ఉపసమనం కలిగించడం, పిల్లల ఆరోగ్య పరీక్షలను ప్రోత్సహించడం, అన్ని ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలతో మరియు ఇంటి వద్ద ఉచితంగా స్క్రీనింగ్ చేయడం ద్వారా ఖర్చు తగ్గి ప్రయోజనం పొందుతారని, అవసరమైన విద్యార్థులకు వైద్య సిబ్బంది దగ్గరుండి తీసుకువెళ్ళి జిల్లా హాస్పిటల్లో ఉచిత రవాణా సౌకర్యం తో మెరుగైన చికిత్సలు చేయించడం జరుగుతుందని, తల్లిదండ్రులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం బాలలకు ఆరోగ్య భరోసా కల్పి స్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ సంధ్యా రాణి, ఎఎన్ ఎం దివ్య, పాఠశాల ప్రధానోపా ధ్యాయు డు వికుర్తి లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత,అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తిలో ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణ

వాస్తవం : చందుర్తి



మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు శరవేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 21 మంది లబ్ధిదారులకు 7 లక్షల 35 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను శుక్రవారంఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు.అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మన ప్రాంతంలో అనేక మందికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మట్టి కొరత లేకుండా చూడాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేసుకుని ఈ దసరా వరకు గృహప్రవేశం చెయ్యాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ ఇందూరి మధు, తహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, పార్టీ నాయకులు నేతికంటి జలపతి, సంతపురి బాల్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సిల్వర్ పథకం,కాంస్య పతకం సాధించిన క్రిసెంట్ హై స్కూల్ విద్యార్థులు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ




తేది 19-07-2025 ఎన్.టి.పి.సి. లో నిర్వహించిన జిల్లా స్థాయి అసోసియేషన్ ఆటల పోటీలలో క్రిసెంట్ పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని బి. మధుప్రియా ట్రైయాథ్లాన్ ఈవెంట్లో పాల్గొని రజత పతకం (సిల్వర్ మెడల్) గెలుచుకుంది.పదవ తరగతి విద్యార్థి అబ్దుల్ ఇర్ఫాన్, 400 మీటర్ పరుగు పందెం లో కాంస్య పథకం సాధించడం జరిగింది.అలగే ఆగస్టు 3 & 4 తేదీలు హనుమకొండ లో ని జె.ఎన్. స్టేడియం లో జరగబోయే 11వ తెలంగాణ రాష్ట్రం జూనియర్ పోటీ లో మధుప్రియ పాల్గొనబోతున్నది.ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.డబ్ల్యు.అయాజ్,సి.ఇ.ఓ.తహా బిలాల్,మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్ ,ప్రిన్సిపాల్ టి.విజయ్ కుమార్,క్రిసెంట్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వాసియా తబస్సుమ్ మరియు బోధనా సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.విద్యార్థుల గెలుపునకు సహకరించిన పాఠశాల పి.ఇ.టి.లు రాజేందర్,మోహన్ లకు ప్రత్యేక అభినందనలు చెప్పారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మాన మహోత్సవ

## కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కందుగుల కుమార్ మాల మహానాడు రామగుండం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు

వాస్తవం : రామగుండం



రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన మాల మహానాడు రామగుండం నియోజకవర్గం యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గ ద్దం వివేక్ వెంకటస్వామి పాత్ర కీలకమని తెలంగాణ ఉద్యమంలో ఎంపీలతో కలిసి వివేక్ వెంకటస్వామి పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రంలో ప్రభుత్వ కేబి నెట్ లో కార్మిక, గనుల శాఖ మంత్రిగా పదవీ బాధ్యత లు చేపట్టడం జరిగింది. బాధ్యతలు చేపట్టి తొలిసారిగా పెద్దపల్లి జిల్లాకు వస్తున్న చెన్నూరు శాసనసభ్యులు,మా ల ముద్దుబిడ్డ వివేక్ వెంకటస్వామికి పెద్దపల్లి మాల సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ఎంబీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్ర మాన్ని పెద్దపల్లి జిల్లా మాల ముద్దుబిడ్డలు ప్రతి ఒక్క రూ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని మాల మహానాడు రామగుండం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కందుగుల కుమార్ పిలుపునిచ్చారు.

## బాల భవిత హెల్త్ క్యాంప్



వాస్తవం తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రం లో గల మైనార్టీ గురుకుల పాఠశాలలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాల భవిత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది.ఈ యొక్క క్యాంప్ ద్వారా 91 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారికి హెల్త్ కార్డులు అందివ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఫీజా డాక్టర్ లక్ష్మీ ప్రసన్న ఏఎన్ఎం ప్రమీల , జ్యోతి,స్కూల్ సిబ్బంది మరియు ఆశా వర్కర్లు లక్ష్మి మానస పాల్గొన్నారు.

## డీజేఎఫ్ అయిదవ మహా సభ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై



వాస్తవం : తిరుమలగిరి

డి జే ఎఫ్ అయిదవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ను తిరుమలగిరి మండలకేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో డి జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం డి రహమాన్ అలీ, జిల్లా నాయకులు షేక్ చాంద్ పాషా, మండలాధ్యక్షులు నీర్మాల బాలకృష్ణ, ఉపాధ్యక్షులు పత్తెపురం విజయ్, కార్యదర్శి ఊడుగు సుధాకర్, గౌరవాధ్యక్షులు బాకీ శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.